ChimataMusic.com

# మళ్ళీ మళ్ళీ పాడాలి ఈ పాట..

**చిత్రం: మట్టిలో మాణిక్యం (1971)**

**పాడినవారు: P సుశీల**

**గీతరచయిత: మైలవరపు గోపి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

మళ్ళీ మళ్ళీ పాడాలి ఈ పాట..

నీ బ్రతుకంత కావాలి పూలబాట..

పచ్చగ నూరేళ్ళు వుండాలని

నా నెచ్చెలి కలలన్ని పండాలని..

మళ్ళీ మళ్ళీ పాడాలి ఈ పాట..

నీ బ్రతుకంత కావాలి పూలబాట॥

**చరణం 1:**

హృదయమనేదీ ఆలయమూ.. స్నేహము దేవుని ప్రతిరూపమూ..

హృదయమనేదీ ఆలయమూ.. స్నేహము దేవుని ప్రతిరూపమూ..

కులమేదైనా.. మతమేదైనా..

కులమేదైనా..మతమేదైనా..దానికి లేదు ఆ భేదమూ॥

మళ్ళీ మళ్ళీ పాడాలి ఈ పాట..

నీ బ్రతుకంత కావాలి పూలబాట॥

**చరణం 2:**

ఆశలు వుంటాయి అందరికీ.. అవి నెరవేరేది కొందరికే..

ఆశలు వుంటాయి అందరికీ.. అవి నెరవేరేది కొందరికే..

ఆనందాల.. తేలే వేళ..

ఆనందాల.. తేలే వేళ.. అభినందనలూ ఈ చెలికీ॥

మళ్ళీ మళ్ళీ పాడాలి ఈ పాట..

నీ బ్రతుకంత కావాలి పూలబాట॥

పచ్చగ నూరేళ్ళు వుండాలని

నా నెచ్చెలి కలలన్ని పండాలని॥

మళ్ళీ మళ్ళీ పాడాలి ఈ పాట..

నీ బ్రతుకంత కావాలి పూలబాట॥